డాక్టర్ బి.వి.రామన్ జ్యోతిష గ్రంథావళి

# జ్యోతిషశాస్త్రములో వాతావరణ & భూకంపాలు



ఆంగ్ల మూలం
డాక్టర్ బి.వి.రామన్

తెలుగుసేత
పుచ్ఛా శ్రీనివాసరావు

మోహన్ పబ్లికేషన్స్, రాజమహేంద్రవరము

# భారీ వర్షములు మరియు సౌరకళంకములు(మాక్సిమా)

## Heavy Rainfall and Sunspot Maxima

కొన్ని సంవత్సరములకు ముందు, ఒకనాటి శుక్రవారం, వాతవరణ నిపుణులు ఉత్తర భారతదేశ వాయువ్యప్రాంతంలో గాలి,ఉరుములతో కూడిన వర్షములు కురుస్తాయని హెచ్చరించడం జరిగింది. అయితే వాస్తవంలో ఢిల్లీ ప్రాంతంలో ఆకస్మికంగా ఏర్పడిన టోర్నడో(*మెరుపుజల్లు-మబ్బునుండి సుడిగాలి ఉత్పన్నమై నేలను తాకి నేలమీదున్న వస్తువులను దీనితో ఎగరకొట్టేది*) వల్ల -గోల్ఫ్ బంతుల పరిమాణంలో భయంకరమైన వడగళ్ళ వాన, ప్రచండమైన గాలులకు మనుష్యులు, ద్విచక్రవాహనాలు గాలికి కొట్టుకుపోవడం, ఆగివున్న భారీవాహనాలు బస్సులు చాలా దూరం ఈడ్చుకు పోవడము, చెట్లు, విరిగిపోవడం, టెలిగ్రాఫ్ స్తంభాలు చూస్తుండగానే వంగిపోయి అపార నష్టం ఏర్పడింది. ఆకస్మికంగా ఎటువంటి ముందు సూచనలు లేకుండానే ఏర్పడిన ఈ విపత్తు కారణంగా ఆనాడు అనేక వందలమంది ప్రమాదాల బారీనపడడంతో ఢిల్లీలోని ప్రధాన వైద్యశాలల్లో అత్యవసర విభాగాలన్ని నిండిపోవడం జరిగింది. దీన్ని గురించి వాతవరణశాఖ అధికారులు ముందుగా చెప్పడంలో విఫలమైనారు.

1977ప్రాంతంలో కోస్తాంధ్ర ప్రాంతంలో ఏర్పడిన తుఫాను నవంబర్ 11వతేదిన తీరం దాటే సమయంలో భయం కరమైన ఉప్పెనగా మారడంతో సుమారు 20వేలకుపైగా జననష్టం, కొన్నివేలకోట్ల ఆస్తులను,చేతికందిన పంటలను కోల్పో వడం ఏర్పడింది. యధాప్రకారం వాతవరణశాఖ ముందు హెచ్చరికలు చేయడంలో ఇక్కడా విఫలమైంది.

జూన్11,1983నాడు ఏర్పడే గ్రహణ సమయం లో జావా ప్రాంతంలో వర్షములు కురుస్తాయని వాతవరణసంస్థ ముందుగా హెచ్చరించడం,అయితే ఆనాడు ఆకాశం నిర్మలంగా ఉండి ఒక్క చినుకు పడకుండా గడచిపోవడం జరిగింది.

సరియైన వాతవరణసూచనలు మందుగాహెచ్చరికలు చేయవలసిన చట్టబద్ధమైన బాధ్యత వాతావరణశాస్త్రజ్ఞుల భుజ స్కంధాలపై ఉంది. కోట్లాదిరూపాయల ప్రభుత్వసొమ్మును ధారా ళంగా ఖర్చుచేస్తూ సైన్యంలాఉన్న అనేకమంది సిబ్బందిని అధికారులను పోషిస్తుంటే, వారు ఏదోతమభాద్యత అన్నట్లు విడుదలచేస్తున్న వాతవరణ బులిటన్లలోనిరాతల గురించి ఈ పుస్తకంలో ప్రస్తావించడం అనవసరమని భావిస్తున్నాను.

భూమిపై అతిభారీవర్షములు పడడానికి, సౌరకళంకము లకు ప్రత్యక్ష సంబంధం ఉన్నదని పశ్చిమదేశాలలో జరిపిన పరిశోధనా ఫలితాలలో తెలుస్తోంది. ఈజిప్ట్‌లోని నైలునదికి ఏర్పడిన వరదలకు సౌరచక్రానికి ప్రత్యక్ష సంబంధము ఉండడం, భారీవరదలకు సౌరకళంకములకు సంబంధము ఎక్కువుగా ఉండడం కనిపిస్తోంది. ఈ సౌరకళంకముల ప్రభావముచే భూమిపై భారీవర్షపాతములు ఉష్ణమండల ప్రాంతంలో తుఫాన్ల వంటి ప్రకృతి వైపరీత్యాలకు కారణమవుతున్నట్లు తెలుస్తోంది.

ఇదేసమయంలో వాతవరణంలోని కదలికలు భయానకంగా ఉండి భూవాతవరణములో సాధరణంకంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవడానికి కారణమవుతున్నాయి. సౌరకళంక భగణానికి భౌమ్యాయస్కాంత క్షోభములకు సంబంధంవల్ల భూమిపై ఉష్ణో గ్రతలు ఎక్కువగాను లేదా మరీతక్కువగాను ఉండడంతో భూమి పరంగా అధిక వర్షపాతాలు లేదా క్షామము మొ.ఏర్పడడం జరుగుతోంది. ఈ కారణములచే సౌరకళంకములకు భూమిపై వాతవరణమునకు ప్రత్యక్షంగా సంబంధం కనిపిస్తోంది.

ఈ సౌరకళంకాల ఆవర్తనము ఏ కారణంచేత ఏర్పడు తున్నది ఇప్పటికి అంతుచిక్క నప్పటికి, రవిచుట్టూ తిరిగే గురు భ్రమణంతో సారూప్యముగా సంబంధముఉన్నట్లు తెలుస్తోంది. సముద్రపు ఆటుపోట్లకు, భూవాతావరణంలోని మార్పులకు అంతేకాక ఘనరూపంలో ఉన్న భూమిలో మార్పులుకు రవి చంద్రులచే ఏవిధంగా కారణమవుతున్నారో, అదే విధంగా వివిధ గ్రహముల ఆకర్షణలు సూర్యుని ఉపరితలంపై మార్పులకు కారణమవుతున్నాయి.

2000 సంవత్సరాలకు పూర్వం వరాహమిహిరుడు సౌర కళంకములు భూమిపై వాటి ప్రభావమును గురించి, పాశ్చాత్య దేశాలలో సూర్యడు ఏదిక్కున ఉదయిస్తాడనే విషయము తెలియని శైశవ దశలోఉన్న రోజులలోనే ఈపరిశోధనలు జరగడం ఆశ్చర్య కరంగా సౌరకళంకములు కనిపించినపుడు భూకంపములు, మెరుపు జల్లులువంటి అసాధారణ క్షామములు ఏర్పడతాయని ఆనాడే చెప్పబడింది.

ప్రతి 11 సంవత్సరములకు ఒకసారి సూర్యునిలో ఈ విపరీతాలు ఏర్పడు తున్నట్లు పాశ్చాత్య శాస్త్రజ్ఞులు గమనించారు. ఈ సౌరకళంకములు ప్రభావం అధికంగా ఉన్న సమయంలో

"భూమియొక్కగుండె చప్పుళ్ళు" అధికంగా ఉండడంతో ఈ రచన రెండవ భాగములో చర్చించబోయే అనేకభూకంపములకు కారణమవుతున్నాయి. ఈ విపత్తులు ఏర్పడడానికి కారణములు ఇవి అనిఖచ్చితంగా ఏశాస్త్రజ్ఞునికి ఈనాటికి అంతుచిక్కకపోవడం గమనార్హం. అదేవిధముగా సౌర కళంకములువల్ల భీతావహమైన గాలులు భౌమ్యాయ స్కాంతములో విశేషమైన మార్పులు తీసుకు వస్తున్నాయని గ్రహించడం జరిగింది.

ఈసౌరకళంకములకు భూమిపై వాతవరణము, ఉష్ణో గ్రతలకు మధ్యగల సంబంధము విశ్వాసమనో అనుమాన మనో భావించనక్కరలేదు. 1880కి పూర్వం ఫ్రెంచి ఖగోళశాస్త్రవేత్త కామిల్లి ఫ్లేమేరియన్(Camilli Flammarian) వ్రాసిన పాపులర్ అస్ట్రానమి అనే గ్రంథంలో "మా ఫ్రెంచిదేశపు వాతవరణములో సుదీర్ఘమైన శీతలవర్షాకాలములకు వరదలకు, సూర్యుని ప్రశాంత స్థితికి ప్రత్యక్ష సంబంధము కలిగి ఉండడం, సౌరకళంకాలకు భిన్నమైన ఉక్కపోతవారణమునకు ప్రత్యక్ష సంబంధం కలద"ని పేర్కోవడం జరిగింది.

కొన్నివేల సంవత్సరములకు పూర్వము వరాహమిహి రుడు పేర్కొన్న విశేషాలనేప్రతిబింబిస్తూ రష్యన్ శాస్త్రజ్ఞుడు ఏ.వి. దృకోవ్ వాతావరణ పరిశీలనలో "సౌర మండలములో ఏర్పడిన కళంకములు,వాటి ఆకార, పరిమాణములు, అవి ఉన్న స్థానము లను జాగ్రర్తగా పరిశీలించవలసి ఉంటుంది" చెప్పడం జరిగింది. అశ్చర్యకరంగా వరాహమిహిరుడు దీని గురించి చెపుతూ సౌర కళంకములు దండాకారముగా ఏర్పడితే ప్రభువులకు కీడు సంభవిస్తుందని,శిరస్సులేని మొండెంవలె ఉన్న అంటువ్యాధులు వ్యాపిస్తాయని, కీలకమువలె (ఇంగ్లీషు అక్షరం వి వలె) ఉంటే దుర్భిక్ష ములు ఏర్పడతాయి".

**దండే నరేంద్ర మృత్యుః వ్యాధిభయంస్యాత్ కబన్ధ సంస్థానే ।**
**దుర్భిక్షం కీలకే అర్కస్థే ॥**

దృకోవ్ మరిన్ని వివరాలు తెలియచేస్తూ సౌరకళంక ములు వంకరటింకర గీతలుగా ఏర్పడి అవి సౌరమండల మధ్య ప్రాంతమునకు ప్రయాణించినా లేదా మధ్యరేఖను దాటినా జల ప్రళయములు ఏర్పతాయని తెలియచేసారు.

వాతావరణం పరిశీలించేపుడు సూర్యునిలో ఏర్పడే మార్పులను పరిశీలించ వలసి ఉంటుందా? అనే విషయాన్ని మనము నిర్ధారణ చేసుకుంటూ, దీనితో పాటు దీనిపై గ్రహముల స్థితి వీక్షణల అవినాభావ సంబంధాన్ని పరిశీలించవలసి ఉం టుంది. తుఫానులు ఏర్పడే రోజులలో గ్రహస్థితులను పరిశీలిస్తూ అదే సమయంలో సౌరకళంకములను పరిశీలిస్తూ వీటికి సాంప్రదాయంగా చెప్పబడిన వాతవరణ సూచనలతో బేరీజువేసి చూస్తే భవిష్యత్తులో ఏర్పడేబోయే తుఫానులను ముందుగా చెప్ప గలమని చెప్పవచ్చును.

తరచూ చెప్పబడే వాతవరణ సూచనలు సాధరణమైన విగా పరిగణించవలసి ఉంటుంది. ఎడారి మధ్యలో వరదలు, భూమధ్యరేఖా ప్రాంతంలో హిమపాతము అసాధరణమైన సంఘటనలై ఒక వ్యక్తి జీవితకాలంలో సంభవించనవి లేదా ఉహించ లేని విషయములైనా అవి ఆసాధ్యమని చెప్పడానికి వీలులేదు. అందుచేత వాతవరణ సూచకులు ఆయా ప్రాంతాల వాతవరణ పరిస్థితులను, ఆ ప్రాంతములో వివిధ కాలములలో ఏర్పడబోయే శీతోష్ణస్థితుల జ్ఞానము కలిగి ఉండాలి. ఇది చాలా ముఖ్యమైన విషయమని చెప్పవచ్చును.

# మంద గ్రహముల ప్రభావము

## Effect of Slow Moving Planets

కొన్ని పరిశోధనలననుసరించి గురుడు సూర్యునికి సమీప మునకు వచ్చిన సమయంలో (Perihelion) దర్భిక్షమైన క్షామ ములు, సూర్యునికి అత్యంత దూరములో ఉన్న సమయంలో (aphelion) గాలిలో తేమపెరిగి మరియు అత్యంత చల్లని వాతవరణం వంటి అసాధరణ మార్పులు ఏర్పడతాయి. రవి చంద్ర, కుజాది గ్రహములు ప్రత్యేకమైన పరిస్థితులలో లేదా కొన్ని ప్రత్యేకమైన యోగములు కలిగించిన సమయంలో ఈ మార్పులు గోచరమవుతాయి.

గ్రహముల బలమైనస్థితులు మరియు వీక్షణలు ప్రపంచ వ్యాప్యంగా వాతవరణంపై బలమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయి. మందగ్రహముల (ప్రత్యేకించి గురు,శనులు) ప్రభావము ప్రత్య క్షంగా, అంటే వాటి వేగాలలో మార్పులు వాటి ద్రవ్యరాశి దీర్ఘకాలం భూమిపై విశేష ప్రభావాన్ని చూపిస్తాయి.

# రవి యొక్క ప్రభావము

## The Sun's Influence

రవి వివిధ గ్రహములతో కలసినపుడు భూవాతవరణ ములో అనేక మార్పులకు కారణమవుతున్నాయి.

బుధునితో కలసినపుడు తీరప్రాంతములలో గాలుల ప్రభావము ప్రభావము ఎక్కువుగా ఉండడం, వాతవరణంలో అల్ప,అధిక పీడనాలు ఎక్కువుగా పెరుగుతాయి.

శుక్రునితో కలసినపుడు అధిక వర్షపాతము లేదా మంచు కురుస్తుంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Jyotissastramulo+Vatavarana+Mariyu+Bhukampa+Suchanalu](http://kinige.com/book/Jyotissastramulo+Vatavarana+Mariyu+Bhukampa+Suchanalu)**

* * *